'ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలి'

సూర్యాపేట టౌన్/సూర్యాపేట అర్బన్, ఫిబ్రవరి 28: ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని తెలంగాణ మజ్దూర్ యూనియన్ (టీఎంయూ) రాష్ట్ర కార్యదర్శి సుంకరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేశ్‌రెడ్డిని ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఆర్టీసీ కార్మికుల వేతన సవరణ బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. గత 13 ఏళ్లుగా ఆర్టీసీలో ఖాళీలను భర్తీ చేయడం లేదని, దీంతో ఉద్యోగులపై పనిభారం ఎక్కువవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్కువ వేతనాలతో విధులు నిర్వహిస్తున్న ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. టీఎంయూ సభ్యులు మాచర్ల భాస్కర్, ఏకాంబరం, నాయని విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్, సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

మఠంపల్లి: విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న కళాబృందం

మఠంపల్లి, ఫిబ్రవరి 28: డ్రగ్స్, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల నియంత్రణపై మండల కేంద్రంలోని మోడల్ స్కూల్, కళాశాల విద్యార్థులకు పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ పి.బాబు మాట్లాడుతూ.. విద్యార్థులు వ్యక్తిగత సమాచారం, ఓటీపీ వివరాలు అపరిచితులకు తెలపొద్దని సూచించారు. గంజాయి, డ్రగ్స్ తదితర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అన్నారు. మైనర్లు వాహనాలు నడిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్.ఎస్: సైబర్ నేరాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని హెడ్ కానిస్టేబుల్ గురులింగం అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబా పూలే పాఠశాలలో సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, కానిస్టేబుళ్లు కీత నరేశ్, మహేందర్, మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మునగాల: మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో డ్రగ్స్, సైబర్ నేరాలపై శుక్రవారం పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఏఎస్ఐ శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపాల్ సైదయ్య గౌడ్, కానిస్టేబుళ్లు శివ, కోటేశ్వరరావు, జ్యోతి, కళాబృందం సభ్యులు ఎల్లయ్య, గోపయ్య, గురులింగం, కృష్ణ, నాగార్జున పాల్గొన్నారు.

'రైతులకు పరిహారం చెల్లించాలి'

ఎండిన వరి పైర్లను పరిశీలిస్తున్న రైతు సంఘం నాయకులు

ఆత్మకూర్.ఎస్, ఫిబ్రవరి 28: ఎస్సారెస్పీ నీళ్లు రాక పంటలు ఎండిపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దండ వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని నశింపేట గ్రామంలో ఎండిపోయిన వరి పైర్లను ఆ సంఘం ఆధ్వర్యంలో పరిశీలించి మాట్లాడారు. ఎకరానికి రూ.25 వేల చొప్పున నష్ట పరిహారం చెల్లించాలని, లేనిపక్షంలో రైతు సంఘం ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యుడు అవిరె అప్పయ్య, మండల కార్యదర్శి సోమిరెడ్డి దామోదర్‌రెడ్డి, ప్రజా సంఘాల నాయకులు సానబోయిన ఉపేందర్, ఎరుకల నాగరాజు, మూల విజయ్‌రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

వాహనదారులు ధ్రువపత్రాలు కలిగి ఉండాలి

● ట్రాఫిక్ ఎస్ఐ మల్లేశ్

అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ ఎస్ఐ మల్లేశ్

కోదాడ రూరల్, ఫిబ్రవరి 28: వాహనదారులు సరైన ధ్రువపత్రాలను కలిగి ఉండాలని ట్రాఫిక్ ఎస్ఐ మల్లేశ్ సూచించారు. శుక్రవారం కోదాడలోని బీఎస్ఎన్ఎల్ కార్యాలయం ఎదుట ట్యాక్సీస్టాండ్ వద్ద వాహనదారులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ద్విచక్ర వాహనదారులు తప్పక హెల్మెట్ ధరించాలని, లైసెన్స్, ఇతర వాహన పత్రాలను కలిగి ఉండాలని సూచించారు. రోడ్డు నియమాలను పాటించి ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పోలీసులకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకటేశ్వర్లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

'యాదవులకు ఎమ్మెల్సీ పదవిని కేటాయించాలి'


సమావేశంలో మాట్లాడుతున్న యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు సైదులు

సూర్యాపేట టౌన్, ఫిబ్రవరి 28: రాష్ట్రంలో ఎమ్మెల్యే కోటాలో ఖాళీ అయిన ఎమ్మెల్సీ స్థానాల్లో ఒకటి యాదవ సామాజిక వర్గానికి కేటాయించాలని అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు మర్యాద సైదులు యాదవ్ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా నుంచి యాదవ సామాజిక వర్గానికి చెందిన వారికి ఎమ్మెల్సీ పదవి ఇచ్చి న్యాయం చేయాలని కోరారు. విలేకరుల సమావేశంలో నాయకులు తూము వెంకన్నయాదవ్, గొడ్డేటి సైదులు, కోడి లింగయ్య, రమేశ్, కంచుగట్ల జానయ్య, నాగరాజు, భిక్షపతి, శ్రీనివాస్, కాసం రాము, మల్లేశ్, వెంకటేశ్, సైదులు, వేల్పుల లింగయ్య, కంచుగట్ల యాదగిరి, మర్యాద రాజు, నర్సయ్య, రమణ తదితరులు పాల్గొన్నారు.

'విద్యార్థులు సైన్స్‌పై అవగాహన పెంచుకోవాలి'

కోదాడ రూరల్: సైన్స్ ప్రదర్శనను ప్రారంభిస్తున్న ఎంఈఓ సలీంషరీఫ్

కోదాడ రూరల్, ఫిబ్రవరి 28: విద్యార్థులు సైన్స్‌పై అవగాహన పెంపొందించుకొని నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలని మండల విద్యాధికారి ఎండీ.సలీంషరీఫ్ అన్నారు. శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా కోదాడ బాలుర ఉన్నత పాఠశాలలోని మేకల అభినవ్ ఇండోర్ స్టేడియంలో అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్, సువెన్ ఫార్మా ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో సంచార విజ్ఞాన శాస్త్ర ప్రయోగశాల సౌజన్యంతో ఏర్పాటు చేసిన సైన్స్ ప్రదర్శనను ఆయన ప్రారంభించి మాట్లాడారు. అంతకుముందు సీవీ.రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఇన్‌ఛార్జి హెచ్ఎం మార్కండేయ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల: జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని ప్రగతి విద్యాలయం, శ్రీచైతన్య పాఠశాల, జడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులు సైన్స్, గణిత నమూనాలు ప్రదర్శించారు. ప్రగతి విద్యాలయంలో నేరేడుచర్ల, పాలకవీడు ఎంఈఓలు సత్యనారాయణరెడ్డి, ఇంజమూరి కాటయ్య, శ్రీచైతన్య పాఠశాలలో పాలకవీడు ఎస్ఐ లక్ష్మీనరసయ్య ప్రదర్శనలను ప్రారంభించారు.

గరిడేపల్లి: గడ్డిపల్లి మోడల్ స్కూల్‌లో సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రిన్సిపాల్ ప్రసన్నకుమారి, ఉపాధ్యాయులు శ్రావణ్, శైలజ, విష్ణువర్ధన్, అనిల్ పాల్గొన్నారు.

కోదాడ టౌన్: కోదాడలోని కేఆర్ఆర్ ప్రభుత్వ అటానమస్ డిగ్రీ కళాశాలలో సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ హడసారాణి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ చందా అప్పారావు, అధ్యాపకులు సుమలత, శ్రీలత, సైదులు, ఆకుల రాజు, వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి: మండలంలోని జలాల్‌పురం హైస్కూల్‌లో సైన్స్ డే నిర్వహించారు. విద్యార్థులు వివిధ రకాల సైన్స్ నమూనాలను ప్రదర్శించగా, ఎంఈఓ శాంతయ్య వాటిని తిలకించారు. హెచ్ఎం అశోక్ పాల్గొన్నారు.

తుంగతుర్తి: మండల కేంద్రంలోని శ్రీవిద్యాభారతి పాఠశాలలో సైన్స్ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రదర్శనలను ఎంఈఓ లింగయ్య పరిశీలించారు.

మద్దిరాల: సైన్స్ దినోత్సవం సందర్భంగా ముకుందాపురం హైస్కూల్‌లో సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఎంఈఓ రవికుమార్, ఉపాధ్యాయులు లింగయ్య, కృష్ణయ్య, తిరుమలేశ్, మధు, అలీమోద్దీన్, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలు సజావుగా నిర్వహించాలి

● ఇంటర్మీడియట్ బోర్డు డిప్యూటీ సెక్రటరీ హేమచందర్

సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ సెక్రటరీ హేమచందర్

సూర్యాపేట అర్బన్, ఫిబ్రవరి 28: ఇంటర్ పరీక్షలను నిబంధనల మేరకు సజావుగా నిర్వహించాలని, అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఇంటర్మీడియట్ బోర్డ్ డిప్యూటీ సెక్రటరీ చకిలం హేమచందర్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రశ్నాపత్రాలు భద్రపరచడంలో నిర్లక్ష్యం చేయకూడదని, లీకేజీకి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మార్చి 5 నుంచి జరుగనున్న పరీక్షల కోసం జిల్లావ్యాప్తంగా 32 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని, 16,948 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని వివరించారు. పరీక్షల కోసం 32 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్లను, 850 మంది ఇన్విజిలేటర్లను నియమించినట్లు చెప్పారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, కేంద్రాల్లోకి సెల్ ఫోన్లకు అనుమతి లేదని స్పష్టం చేశారు. సమావేశంలో డీఐఈఓ భానునాయక్, ప్రిన్సిపాళ్లు కృష్ణయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా రథోత్సవం

రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

బండ లాగుతున్న ఎద్దులు

మేళ్లచెర్వు, ఫిబ్రవరి 28: మహాశివరాత్రిని పురస్కరించుకొని మేళ్లచెర్వులో నిర్వహిస్తున్న స్వయంభు శంభులింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం రథోత్సవాన్ని అంగరంగ వైభవంగా జరిపారు. ఈ సందర్భంగా ఆలయం ఎదుట రథాంగ పూజ, రథాంగ హోమం, బలిహరణ తదితర పూజలను అర్చకులు కొంకపాక రాధాకృష్ణమూర్తి, విష్ణువర్ధన్‌శర్మ, ధనుంజయశర్మ శాస్త్రోక్తంగా నిర్వహించారు. శివపార్వతుల ఉత్సవ విగ్రహాలను రథంపై ఉంచి గ్రామ పురవీధుల్లో ఊరేగించారు. కార్యక్రమంలో దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ భాస్కర్, ఈఓ కొండారెడ్డి, అభివృద్ధి కమిటీ చైర్మన్ శంభిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఎద్దుల పందేలు, కబడ్డీ పోటీలు

మహాశివరాత్రి సందర్భంగా మేళ్లచెర్వులో నిర్వహిస్తున్న ఎద్దుల పందేలు శుక్రవారం ఉత్సాహంగా సాగాయి. మరోవైపు కబడ్డీ పోటీలు ఉత్కంఠగా నడుస్తున్నాయి. పోటీలను వీక్షించేందుకు అభిమానులు భారీగా తరలివచ్చారు.

ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి

హుజూర్‌నగర్‌లో భోగ్ బండార్ నిర్వహిస్తున్న గిరిజనులు

నేరేడుచర్ల, ఫిబ్రవరి 28: సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలను శుక్రవారం నేరేడుచర్లలో ఘనంగా నిర్వహించారు. గిరిజనులు నృత్యాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో గిరిజన నాయకులు రమావత్ పాండునాయక్, రమావత్ కిరణ్ నాయక్, సైదానాయక్, శ్రీనివాస్ నాయక్, మంగ్యానాయక్, అంజినాయక్, శ్రీధర్, భాస్కర్, నాగార్జున, హేమ్లనాయక్, హుస్సేన్, శ్రీరాములునాయక్ తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్: నియోజకవర్గ కేంద్రంలో సంతు సేవాలాల్ జయంతిని గిరిజనులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలో భారీ ర్యాలీ చేపట్టి భోగ్ బండార్ నిర్వహించారు. కార్యక్రమంలో ఉత్సవ కన్వీనర్ తులసీరాం నాయక్, మాజీ ఎంపీపీలు భూక్య గోపాల్, పార్వతి, మాజీ జడ్పీటీసీ మోతీలాల్ తదితరులు పాల్గొన్నారు.

'కీతవారిగూడేన్ని మండలంగా ఏర్పాటు చేయాలి'

సమావేశంలో పాల్గొన్న అఖిలపక్ష నాయకులు

గరిడేపల్లి, ఫిబ్రవరి 28: మండల పరిధిలోని కీతవారిగూడెం గ్రామాన్ని కొత్త మండలంగా ఏర్పాటు చేయాలని అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం కీతవారిగూడెంలో నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో నాయకులు మాట్లాడారు. పరిసర గ్రామాల ప్రజల సౌకర్యార్థం కీతవారిగూడెంను మండలంగా ఏర్పాటు చేయాలనే డిమాండ్‌తో ఈ నెల 6వ తేదీన కీతవారిగూడెం శ్రీసత్యసాయి కల్యాణ మండపంలో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు హాజరై మద్దతు తెలుపాలని కోరారు. సమావేశంలో 14 గ్రామాల నాయకులు షేక్ చాంద్‌మియా, కీత సోమయ్య, నర్సింగ్ వెంకటేశ్వర్లు, తుమ్మల సైదులు, పొలంపల్లి ఆనంద్‌బాబు, నర్సింగ్ అంజయ్య, నర్సింగ్ నాగ సైదులు, బాదె నర్సయ్య, బొల్లెపల్లి సైదులు, బొల్లెపల్లి శ్రీను, కొమర్రాజు నాగయ్య, బండారు సైదులు, భిక్షం, అంజయ్య, సాయి పాల్గొన్నారు.

'టైలర్లను ప్రభుత్వం ఆదుకోవాలి'

నేరేడుచర్లలో కుట్టుమిషన్ సృష్టికర్త విలియం వొవెల్స్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న టైలర్లు

సూర్యాపేట టౌన్, ఫిబ్రవరి 28: టైలర్లను ప్రభుత్వం ఆదుకోవాలని పట్టణ క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు గండూరి కృపాకర్ కోరారు. శుక్రవారం భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ వర్ధంతి, ప్రపంచ టైలర్స్ డే సందర్భంగా సూర్యాపేట లేడీస్ టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రోగులు, వారి బంధువులకు అన్నప్రసాద వితరణ చేసి మాట్లాడారు. ప్రభుత్వం వృద్ధులైన టైలర్లకు పెన్షన్‌తో పాటు ఉచిత ఆరోగ్య బీమా సౌకర్యం, టైలర్లకు ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో బోనగిరి చంద్రకళ, మొక్క రామాంజనేయులుగౌడ్, కోణం చంద్రశేఖర్, అంజమ్మ, నగేశ్, సంపత్, జగదీశ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

కోదాడ: పట్టణంలో ది కోదాడ మాస్టర్స్ అసోసియేషన్ టైలరింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో టైలర్స్ డేని ఘనంగా నిర్వహించారు. కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ షేక్ బషీర్, సీఐటీయూ జిల్లా కోశాధికారి కోటగిరి వెంకటనారాయణ, పట్టణ కార్యదర్శి ఎం. ముత్యాలు, మాజీ కౌన్సిలర్లు షేక్ నయీమ్, డాక్టర్ బ్రహ్మంతో పాటు నాగచారి, షేక్ చాంద్‌పాషా, సూర్యప్రకాశ్, షేక్ జానీ తదితరులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల: టైలర్స్ డే సందర్భంగా నేరేడుచర్లలోని చౌరస్తా వద్ద కుట్టుమిషన్ సృష్టికర్త విలియం వొవెల్స్ చిత్రపటానికి మండల టైలర్స్ యూనియన్ ఓనర్స్ సంఘం అధ్యక్షుడు ఎస్‌కే.చాంద్‌పాషా ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో శ్రీనివాసచారి, పుల్లయ్య, లతీఫ్, రాజేశ్, ఆనంద్, బషీర్ పాల్గొన్నారు.

మఠంపల్లి: మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద టైలర్స్ యూనియన్ ఆధ్వర్యంలో విలియం వొవెల్స్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. టైలర్లు పిండిప్రోలు రామచంద్రయ్య, ఏడుకొండలు, నరసింహారావు, బద్రి, నాగరాజు, హనుమంతరావు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పుల సంఖ్య పెంచాలి

● డీఎంహెచ్ఓ కోటాచలం

హుజూర్‌నగర్, ఫిబ్రవరి 28: ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పుల సంఖ్యను పెంచాలని డీఎంహెచ్ఓ కోటాచలం అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో వైద్యుడు నక్క రవి, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థిని అదృశ్యంపై ఫిర్యాదు

మేళ్లచెర్వు, ఫిబ్రవరి 28: మండలంలోని రామాపురం గ్రామంలో ఓ విద్యార్థిని అదృశ్యమైన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఎస్ఐ పరమేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. రామాపురంలోని తన అమ్మమ్మ ఇంట్లో ఉంటూ కోదాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సెకండియర్ చదువుతున్న విద్యార్థిని నాలుగు రోజుల క్రితం కాలేజీకి వెళ్లి వస్తానని చెప్పి తిరిగి రాలేదు. తెలిసిన వారి ఇళ్లలో వెతికినా ఫలితం లేకపోవడంతో ఆమె తాత స్థానిక పోలీస్ స్టేషన్‌లో గురువారం ఫిర్యాదు చేశారు. కాగా, విద్యార్థినికి ఇన్‌స్టాగ్రాంలో కోదాడ మండలానికి చెందిన ఓ యువకుడితో పరిచయం ఏర్పడగా, ఆమె బంధువులు యువకుడిని ఇటీవల ఫోన్‌లో మందలించినట్లు తెలిసింది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పుస్తెలతాడు చోరీ

చివ్వెంల, ఫిబ్రవరి 28: మహిళ మెడలోని పుస్తెలతాడు అపహరించిన ఘటన మండలంలోని మోదిన్‌పురం గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన నారెడ్డి ధనమ్మ గురువారం రాత్రి ఇంట్లో ఒంటరిగా ఉండగా, గుర్తు తెలియని వ్యక్తి ఇంట్లోకి ప్రవేశించి ఆమె మెడలోని 4 తులాల బంగారు పుస్తెలతాడు తెంపుకొని పారిపోయాడు. ఈ ఘటనలో ధనమ్మ మెడకు, తలకు గాయాలు కాగా చికిత్స నిమిత్తం సూర్యాపేట జనరల్ ఆసుపత్రికి తరలించారు. శుక్రవారం బాధితురాలి కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ మహేశ్వర్ తెలిపారు.

పేకాడాతున్న ఐదుగురి అరెస్ట్

పెన్‌పహాడ్, ఫిబ్రవరి 28: మండల పరిధి అనంతారం గ్రామ శివారులోని ఆవుల చెరువు వద్ద పేకాట ఆడుతున్నారన్న విశ్వసనీయ సమాచారంతో సిబ్బందితో కలిసి ఎస్ఐ గోపికృష్ణ శుక్రవారం సాయంత్రం దాడులు నిర్వహించారు. పేకాడుతున్న అనంతారం గ్రామానికి చెందిన నలుగురిని, సింగరెడ్డిపాలెం గ్రామానికి చెందిన ఒకరిని అరెస్ట్ చేసి వారి నుంచి రూ.5 వేల నగదు, ఐదు మోటాక్ బైక్‌లు, ఐదు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకొని సీజ్ చేశారు.

బీఆర్ఎస్ నాయకుల నివాళి

పెన్‌పహాడ్, ఫిబ్రవరి 28: మండలంలోని అనంతారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మండల నాయకుడు పల్లెపంగు మదన్ సతీమణి రాణి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. మాజీ ఎంపీపీ నెమ్మాది భిక్షం, పలువురు బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు దంతాల వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు కట్ల నాగార్జున, మాజీ ఎంపీటీసీ మామిడి రేవతిపరంధాములు, రైతుబంధు సమితి మండల మాజీ అధ్యక్షుడు పొదిల నాగార్జున, దండెంపల్లి సత్యనారాయణ, పుట్ట సతీశ్, మామిడి శ్రీకాంత్, బోడ లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం

నేరేడుచర్ల, ఫిబ్రవరి 28: అమావాస్య రోజున పితృదేవతలు భూమిపైకి వస్తారని, వారిని సంతృప్తి పరిచేందుకు అన్నదానం చేస్తే పుణ్యమని నేరేడుచర్ల వాసవి కన్యకా పరమేశ్వరి సేవా సమితి సభ్యులు పేర్కొన్నారు. శుక్రవారం అమావాస్యను పురస్కరించుకొని నేరేడుచర్లలో సుమారు 500 మంది నిరుపేదలకు సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు రాచకొండ శ్రీనివాసరావు, పోలిశెట్టి వెంకటేశ్వర్లు, కందిబండ శ్రీనివాసరావు, గెల్లి లక్ష్మీనరసింహారావు, ఈగ శ్రీనివాసరావు, సురేశ్, కృపాకర్, కోటేశ్వరరావు, నటరాజ్, శ్రీనివాస్, సత్యనారాయణ, మోహన్, మధు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శుల మండల కమిటీ ఎన్నిక


తిరుమలగిరి మండల పంచాయతీ కార్యదర్శుల నూతన కమిటీ

తిరుమలగిరి, ఫిబ్రవరి 28: తిరుమలగిరి మండల పంచాయతీ కార్యదర్శుల నూతన కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా నలబోలు నాగలక్ష్మి, ఉపాధ్యక్షుడిగా పందిరి మధుకర్, జనరల్ సెక్రటరీగా పి.కిరణ్, ట్రెజరర్‌గా దార సరిత, మీడియా కన్వీనర్‌గా ఇర్ఫాన్‌తో పాటు కార్యవర సభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఎంపీఓ భీమ్‌సింగ్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

'శ్రామిక మహిళా పోరాట దినోత్సవాన్ని' గ్రామగ్రామాన జరపాలి

సమావేశంలో మాట్లాడుతున్న పీఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి నర్సమ్మ

సూర్యాపేట టౌన్, ఫిబ్రవరి 28: అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినోత్సవాన్ని మార్చి 1 నుంచి 8వ తేదీ వరకు గ్రామగ్రామాన జరపాలని పీఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల నర్సమ్మ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన సంఘం సమావేశంలో ఆమె మాట్లాడారు. ఇంటా, బయట మహిళలపై అంతులేని వివక్ష, అణిచివేత కొనసాగుతున్నదని, లైంగిక హింస పెరుగుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్ కేంద్రంగా త్వరలో జరగనున్న ప్రపంచ అందాల పోటీలను వ్యతిరేకిస్తున్నామని, వాటిని అడ్డుకుంటామని తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షురాలు రామలింగక్క, జిల్లా కమిటీ సభ్యులు సైదమ్మ, సామ ఉపేంద్ర, జి.కావ్య, మంగమ్మ, జయసుధ పాల్గొన్నారు.

'ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన ప్రభుత్వం'

అనంతగిరి, ఫిబ్రవరి 28: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరించిందని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ములకలపల్లి రాములు విమర్శించారు. శుక్రవారం అనంతగిరిలో నిర్వహించిన సీపీఎం మండల కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయినప్పటికీ ఏ ఒక్క వాగ్దానం కూడా అమలు చేయలేదని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి పథకాలు ప్రకటించి నేటికీ అమలు చేయలేదని అన్నారు. ఇప్పటికైనా సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో తీవ్రమైన కరువు పరిస్థితులు ఏర్పడ్డాయని, రైతుల పంటలు ఎండుతన్నా ప్రభుత్వం కనీసం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి రాపోలు సూర్యనారాయణ, మండల కమిటీ సభ్యులు వీరయ్య, సాదే కోటేశ్వరరావు, కొండమడుగుల వెంకటేశ్వర్లు, శ్రీను పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన

మోతె, ఫిబ్రవరి 28: జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా గ్రీన్‌క్లబ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండలంలోని రావిపహాడ్ ఎంపీపీఎస్, జడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణపై శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షుడు ముప్పారపు నరేందర్ మాట్లాడుతూ.. ప్లాస్టిక్ కవర్ల వాడకాన్ని నిషేధిస్తే పర్యావరణాన్ని రక్షించినట్లు అవుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలను నాటాలని కోరారు. కార్యక్రమంలో తల్లాడ రామచంద్రయ్య, కొక్కుల సంపత్, బండి పాపిరెడ్డి, అమృతరెడ్డి, ఎన్.పరమేశ